# ఆత్మలను పరీక్షించుడి
## TEST THE SPIRITS

మా లూథరన్ ఒప్పుదల సంఘమునందు దేవుని దర్శనములు కలిగిన వ్యక్తులు ఎవరూ లేరు. భాషలు మాట్లాడము. దురాత్మలను వెళ్ళగొట్టుట వంటివి చేయము. మాలో ఎవరివలననూ చేతులుంచుట వలన స్వస్థత కలుగుట వంటిది లేదు.మేము స్వతంత్రముగా దీనిని అంగీకరించి, మేము కలిగియున్నదంతా సత్యము, పవిత్రమైన ఆయన వాక్యమేనని దేవుని మహిమ పరుస్తాము. అద్భుతములు చేయు అపోస్తలుల సామర్థ్యము మీద దేవుని వాక్యము యొక్క మహిమ, శక్తి నీడవలె ఆవరించినవి. దేవుడు ఇంకనూ అద్భుతములు చేయగలడు. సువార్త యందలి బాప్తీస్మ కార్యం ద్వారా ఒక చిన్న బిడ్డను కాని, అవిశ్వాసియైన ఒక వ్యక్తి హృదయమును వాక్యం ద్వారా గాని ఆయన క్రీస్తు సువార్త యందలి శక్తితో మార్చగలడు. ప్రభురాత్రి భోజన సంస్కారము ద్వారా కాని లేక దేవుని వాక్యమునందలి నిగూఢమైన శక్తి ద్వారా గాని విశ్వాసమును బలపరచగలడు. మీరు చూచిన విధముగానే, మా ప్రాముఖ్యత అంతా దేవుని వాక్యమునకే - అనగా ప్రాముఖ్యత దేవుని పరిశుద్ధ గ్రంథమును గూర్చి.

ఆయన వాక్యములో కొనసాగినట్లయితే మనము ఆయన శిష్యులము అని దేవుడు బోధించెను. అప్పుడు మనం సత్యమును తెలిసికొని,సత్యము ద్వారా స్వతంత్రులమగుచున్నాము. యోహాను 8:31 -32. హెబ్రీ 4:12లో దేవుని వాక్యము యొక్క అద్భుత శక్తి “ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలము గలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది.” అని వివరించుచున్నది. పౌలు సువార్తను రక్షణను గూర్చిన దేవుని శక్తి గానే దృష్టించుచున్నాడు. రోమా 1:6.

ఈ కరపత్రమునందు అత్యంత శక్తివంతమైన దేవుని వాక్యమును గూర్చి చదువుచున్నాము. దైవ వాక్యమును చదువుట ద్వారా దేవుని ఆత్మ మీ విశ్వాసమును బలపరుచును గాక!

### ఆత్మలను పరీక్షించుడి:

ఆత్మలు దేవునికి చెందినవో కావో పరీక్షించమని అభిషిక్తమైన ప్రేమ ప్రోత్సహిస్తుంది.ఆత్మలను ఏవిధంగా పరీక్షిస్తాం. దేవుని వాక్యపు వెలుగులో పరిశీలిద్దాం. భాషలను, అద్భుతములను, స్వస్థతలును, దర్శనములను దేవునికి చెందినవా లేక మరియొక మూలం నుండి కలిగినవా అని అర్థం చేసికొనుటకు అవసరమైన వెలుగును దేవుని వాక్యం అందిస్తుంది. ప్రస్తుతం అవి ఉన్నవా, లేవా అని పరిశోధించుటకు దేవుని వాక్యము మనకు నిలకడ మరియు నిశ్చయతమై యున్నది. అబద్ధ ప్రవక్తలను గూర్చి, అంత్యక్రీస్తు ఆత్మను గూర్చి ప్రేమతో చేయుచున్న అపోస్తలుల హెచ్చరికను గమనించండి. 1 యోహాను 2:18 -27, 4:1-6, చదువరులు తప్పుడు ఆత్మను కాక, నిజమైన ఆత్మను కలిగియుండునట్లు ఈ కరపత్రమును ముద్రించి, పంచిపెట్టుట మా ప్రేమకు సూచనయై యున్నది.

### ఆత్మ వరములు:

అపోస్థలుల కాలంలో వలె ప్రస్తుతము కూడా దేవుని సంఘములో ఆత్మవరములు ద్వారా అద్భుతములు జరిగించవచ్చునని కొందరు చెప్పియున్నారు. మొట్టమొదటిగా ఆత్మ యొక్క ఉన్నతమైన వరములేమిటో చూద్దాం.ఎవరి లిస్టులోనైనా మొదట ఉండవలసినది పాపక్షమాపణ. “ఆయన ఈ మాట చెప్పి వారి మీద ఊది - పరిశుద్ధాత్మని పొందండి.మీరు ఎవరి పాపములు క్షమింతురో అవి వారికి క్షమింపబడును. ఎవరి పాపములు మీరు నిలచియుండనిత్తురో అవి వారికి క్షమింపబడును. ఎవరి పాపము మీరు నిలచియుండనిత్తురో అవి నిలచి యుండునని వారితో చెప్పెను. “యోహాను 20:22-23 అపోస్థలుల యొక్క భయంకర పాపములకు క్షమాపణ లభించినది మరియు దీనికి మీరుగా సాక్ష్యమిచ్చుట, ప్రకటించుట అను కర్తవ్యములు వారి ముందున్నవి.

ఈ పాపక్షమాపణ అను వరమునుండి దేవుడు వారికి ఇతరములు అనుగ్రహించుచున్నాడు. దేవుని వాక్యమును అనసరించక పోవుటవలన కలిగిన అలజడిలోను, అయోమాయములోను ఉన్న కొరింధు సంఘమునకు పౌలు “కృపా వరములలో శ్రేష్ఠమైన వాటిని ఆసక్తి తోఅపేక్షించుడి ఇదియుగాక సర్వోత్తమమైన మార్గమును మీకు చూపుచున్నాను. ” అని I కొరింధీ 12:31 లో వ్రాసియున్నాడు. అదే అధ్యాయం లోని 23 వ వచనములో ఉన్నతమైన వరములను ప్రకటించిన దంతయు దేవుని వాక్యపు శక్తి ద్వారనే” అని సూచకక్రియలు పలుకుచున్నవి. వారు వాక్యమునకు దూరముగా కాక

వాక్యఘనతను గూర్చి చెప్పిరి. పరలోక సంబంధమైన ప్రకటన అను “ప్రకటన” గ్రంథము తో పాటుగా ఒకసారి బైబిల్ సంపూర్తిగా ఇవ్వబడినది. అంటే పరలోక సంబంధమైన ప్రకటన కొరకు దర్శనములు, అన్యభాషలు వంటి వాటి అవసరములేదని అర్థము. బైబిలు చివరి భాగములో దైవ ప్రవచనములకు దేనిని కలుపకూడదని కఠినమైన హెచ్చరిక కూడా ఉన్నది. “ ఈ గ్రంథమందున్న ప్రవచనవాక్యములను విను ప్రతివానికి నేను సాక్ష్యమిచ్చునది ఏమనగా -- ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపిన యెడల, ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్ళు దేవుడు వానికి కలుగజేయును;” ప్రకటన 22:18.

మన ప్రభువునకు, ఆయన చేసిన అద్భుతములకు ఒక పోలిక యున్నది. వ్యక్తిగత అద్భుతములు, స్వస్థతలు ఆయా వ్యక్తులకు సహాయం చేసినవి మరియు దేవుని ప్రేమను వెల్లడిపరచినవి. ఆయన చేసిన అద్భుత కార్యాలు ఆయన దేవుని కుమారుడని సాక్ష్యమిచ్చున్నవి. ఏ మనుష్యుడైనా, ఎప్పుడైనా ఆయన చేసిన కార్యముల వంటివి చేశాడా? అపో॥ యోహాను 1:14 లో "ఆ వాక్యము శరీర ధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను; తండ్రివలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి." అని వ్రాశాడు. దేవుని వాక్కు శరీరముగా వచ్చినదనియు, మహిమాన్వితంపైన దేవుడు మానవాళిని రక్షించు వాడనియు ఆయన అద్భుతకార్యములు ఆయనను నిరూపించుచున్నవి. ఏసుమానవ శరీరిగా భూమి మీద నడచినప్పుడు ఆయనను చూపించి "ఆయన మాట చెవియొగ్గి వినుడి." అని చెప్పారు. అదేవిధముగా అపోస్థలులు వాక్యమును బోధించినప్పుడు, వారు వాక్యపరిచర్యతో పాటు చేసిన సూచిన క్రియలు కూడా "ఇది దేవుని పరలోక ప్రకటన వినండి అని చెప్పినవి.

హెబ్రీ పత్రిక లేఖికుడు హెబ్రీ 2:1; 3-4 అందు "కావున మనము వినిన సంగతులను విడచిపెట్టి కొట్టుకొనిపోకుండునట్లు వాటి యందు మరి విశేషజాగ్రత్త కలిగియుండవలెను ........... ఇంతగొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము? అట్టి రక్షణ ప్రభువు బోధించుటచేత ఆరంభమై, దేవుడు తన చిత్తానుసారంగా సూచక గూర్చి పౌలు తెల్పుచున్నాడు. అతడు వాటిని గూర్చి మొదటిగా రెండవదిగా, మూడవదిగా ..... అని ప్రకటించు చున్నాడు. ఒక వ్యక్తిని అపోస్థలునిగా, బోధకునిగా చేయుటకు ఉన్నతమైన వరములు బలపరచును. ఈ మూడు బాధ్యతలు దైవవాక్యము నందు ముఖ్యమై యున్నవి. అన్నింటి కన్న ముఖ్యమైనది వాక్యము ఎందుకనగా అది విశ్వాసమును ఈ పాపాంధకార కాలములో మండునట్లుగా వెలిగించును, బలపరచును.

దేవుని వాక్య పఠనమువలన ఆత్మీయవరములైన విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ కలుగును. I కొరింధీ 13 వ అధ్యాయంలో పౌలు "ప్రేమ" ను ప్రత్యకంగా వేరు చేసినాడు. ఆ అధ్యా.లో అతడు భాషలు "నిలిచి పోవును" అని చెప్పెను. తరువాత 14వ అధ్యా. లో అతడు అన్య భాషలను గూర్చి వివరముగా చెప్పియున్నాడు. ఎందుకనగా కొరింథు వారు వాటిని గూర్చి అయోమయంలో ఉన్నారో వారందరూ 14వ అధ్యాయంను వివరంగా పఠించాలి. పౌలు భాషలు అనునది ఎంత చిన్న వరమో తెలియజేస్తున్నాడు. వాక్యమే శక్తివంతమైనది. "అయినను సంఘములో భాషతో పదివేల మాటలు పలుకుటకంటె, ఇతరులకు బోధకలుగునట్లు నా మనస్సుతో అయిదు మాటలు పలుకుమేలు". I కొరింధి 14:19.

అపోస్థలుల కాలంలో ఉన్నతమైన వరములున్నాయి. మరియు అల్పమైన వరములున్నాయి.క్రైసవ విశ్వాసంలో అభివృద్ధి చెందుటకు, మన రక్షణకొరకు మనకింకా ఉన్నతమైన వరములను కల్గియున్నాము.

## అల్పమైన వరములతో అద్భుతములు చేయుటలో ఉద్దేశ్యం:

అల్పమైన వరములతో అద్భుతములు చేయుటలో ఉద్దేశ్యమును వివరించు ఒక ముఖ్య లేఖన భాగమున్నది. మార్కు 16:20, చదువుదాం. "వారు బయలు దేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడై యుండి, వెనువెంట జరుగుచు వచ్చిన సూచక క్రియల వలన వాక్యమును స్థిరపరచుచుండెను. ఆమెన్". అ పోస్థలుల ద్వారా చేయబడిన సూచిక క్రియలు ఇవ్వబడిన సందేశమును రుజువు చేయుచున్నాయి. "వీరు క్రియల చేతను మహత్కార్యముల చేతను, నానా విధములైన అద్భుతముల చేతను, వివిధములైన పరిశుద్ధాత్మ వరములను అను గ్రహించుట చేతను, వారితో కూడా సాక్ష్యమిచ్చుచుండగా వినినవారిచేత మనకు దృఢపరచబడెను." అని చెప్పుచున్నాడు. దేవుడు అద్భుతముల ద్వారా అది ఆయన వాక్కు అని సాక్ష్యమిచ్చుచున్నాడు.

బైబిలు యొక్క సాధారణ నిబంధన పూర్తి అయినది. ఇదంతయు దేవుడు ఆయన వాక్యమూలంగా మనకిచ్చిన ప్రకటన. ఆయన మన కొరకు గెల్చిన రక్షణ మార్గము, దేవుని ప్రేమ వాక్యమునందు వెల్లడి అగుచున్నవి కనుక మనం దానిని చదువవలెను, ధ్యానించవలెను, నేర్చుకొనవలెను మరియు విశ్వసించవలెను. వాక్యము అను గ్రహింపబడులో సూచనలు కూడా కలసి యున్నవి. మన కిప్పుడు వాక్యము సంపూర్తిగా ఉన్నది.

## అద్భుతములుగా పిలువబడువాటి యొక్క మూలము:

ఈ దినములలో అద్భుతములుగా పిలువబడు వాటి యొక్క మూలము అంతయు మోసం పౌలు యొక్క దినములలో అనేకమంది వ్యక్తులు తమకు కల్గినదాని కంటె ఎక్కువగా గొప్ప సత్యములను ముందుగా వెల్లడించినట్లుగ, అద్భుతములు చేసినట్లుగ నటించి మోసపుచ్చెడివారు. అదంతయు వారికి ప్రచారము కలిగి ప్రజలు వారిని వెంబడించుట కొరకు. తన యుక్తులను గొప్పగా భావించు సీమోను అను మాంత్రకుని పేతురు కలిశాడు, "అయితే కుయుక్తిగా నడచుకొనకయు, దేవుని వాక్యమును వంచనగా బోధింపకయు, సత్యమును ప్రత్యక్షపరచుట వలన ప్రతి మనుష్యుని మనస్సాక్షి ఎదుట మమ్మును మేమే దేవుని సముఖ మందు మెప్పించుకొనుచు, అవమానకరమైన రహస్యకార్యములను విసర్జించియున్నాము. ............ అంధకారములో నుండి వెలుగు ప్రకాశించునుగాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము ఏసుక్రీస్తు నందు వెల్లడి పరచుటకు మ హృదయములలో ప్రకాశించెను. గనుక మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుట లేదు గాని, క్రీస్తు ఏసును గూర్చి ఆయన ప్రభువనియు, మమ్మును

గూర్చి, ఏసు నిమిత్తను మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము.'' II కొరింథ 4:2,5. పౌలు కాలమునకు ఇప్పటికి తేడాలేదు. మానవులు ఇంకనూ తమకు గొప్ప పేరు రావలెనని దానికొర్కై ప్రాకులాడుచున్నారు. అట్టివి అన్నియూ మోస పరచుట కొరకే అనునది ఒకటే దీనికి జవాబు. బాల్యము నుండి దుష్టత్వముతో నిండిన మనుష్యుని ఊహపరిధిలో ఇది మంచిదే.

రెండవదిగా, ఇది మానవుని మనస్సు యొక్క యుక్తులకు సంబంధించి నదై యుండవచ్చు. మానవుని మనస్సు దేవుని అద్భుతమైన వరము. మనలో ఎవరూ మన మనస్సులకు పూర్తిగా ఉపయోగించుట లేదు. మనము గ్రహించుదాని కంటె ఎంతో ఎక్కువగా ఈ బహుమానం నందున్నది. మన శరీరమే కాక, మన మనస్సు కూడ నిజముగా ఎంతో ''భయము పుట్టించునట్లుగా మరియు ఆశ్రర్యకరముగా చేయబడినాము. చాలా సమయము ఏమీ తినకుండా ఉన్న తర్వాత మీ మనస్సులో కలిగే వింత ఆలోచనలు బహుశా మీకు అనుభవము అయి ఉండవచ్చు. మనస్సు మీద మత్తు మందుల యొక్క ప్రభావమును గూర్చి మనము చదివి ఉంటాం.

ప్రస్తుతం అద్భుతములు అనబడు వాటి విషయంలో ఈ ''స్వస్థపడుట'' అనునది ''సైకోమాటిక్'' అను ఒక మానసిక ఒత్తిడికి సంబంధించిన శరీరం ఉంటుంది. ఒక వ్యక్తి తన చేతిని ఒక స్థానము కంటె పైగా కదిలించ లేకపోతున్నాడను కుందాం. ఇది శరీరంలోనో, ఏదైనా అవయవములోనో ఉన్న సమస్య వలన కాక మానసిక ఆధీనం వలన కావచ్చు. బహుశ ఇది చేయి ఇంకొంచెం పైకి కదిలిస్తే నొప్పి కల్గుతుందనే భయం వలన కావచ్చు. ఉద్రేకపూరిత ఆవేశంలో ఎవరైనా ఆ చేతిని పైకి కదిలించవచ్చు, కాని ప్రభువు వలన పుట్టు గ్రుడ్డివాడు చూపు పొందిన స్వస్థత వంటిది కాదు. ''సైకోమాటిక్'' అను మానసిక వ్యాధి బాగయ్యే విషయంలో కొద్దీ, గొప్ప వ్యక్తిగత ప్రభావము కన్పిస్తుంది.

మూడవదిగా, అద్భుతములు చేయు సాతాను శక్తిని మనం తక్కువ అంచనా వేయకూడదు. వాడు అబద్ధములకు జనకుడును మరియు ఆది నుండి మోసకారియై యున్నాడు. పౌలు ఎఫెసునకు వ్రాయుచూ సాతాను చాలా శక్తిమంతుడని చెప్పియున్నాడు. ఎఫెసీ 2:2, 6'10,11. పౌలు పాప పురుషుడైన అంత్యక్రీస్తును గూర్చి చెప్పుచూ II థెస్స 2:9-10 అందు ''నశించుచున్న వారు తాము రక్షింపబడుటకై సత్యవిషయమైన ప్రేమను అవలంబింపక పోయిరి గనుక, వాని రాక అబద్ధ విషయమైన సమస్త బలముతోను, నానా విధములైన సూచక క్రియలతోను, మహత్కార్యములతోను, దుర్నీతిని పుట్టించు సమస్త మోసముతోను, నశించుచున్నవారిలో సాతాను కనుపరచు బలమును అనుసరించి యుండును. ''అని వ్రాసెను. సాతాను అయోమయము కలిగించి వేరుపరచు వాడైయున్నాడు. అద్భుతములుగా చెప్ప బడుచున్న వీటి వెనుక సాతాను కూడా ఊంటాడు.

## వ్యక్తిగత సంఘటనలు :

వ్యక్తి గతముగా అద్భుతములుగా చెప్పబడువాటిని కొన్నిటినిప్పుడు మనం చూద్దాం. ఒక వ్యక్తి అన్యభాషలను బాగా 'అభ్యాసం' చేసి వాటి కొన్ననిప్పుడు మనం చూద్దాం. ఒక వ్యక్తి అన్యభాషలను బాగా 'అభ్యాసం' చేశాడనుకుందాం. ఇది మాట్లాడు వ్యక్తికి ముందు తెలియని క్రొత్త భాషను మాట్లాడు శక్తియై ఉండాలి. అసలు అన్యభాషలను గూర్చి పెంతెకొస్తు దినమందు మనం మొట్టమొదట చూడగలము. అపో.కా. 2వ అధ్యా. నందు పెంతెకొస్తు పండుగ కొరకు యెరుషలేం నందు సమకూడినప్పుడు వారికి తెలియని క్రొత్తభాషలలో వారు మాట్లాడియున్నారు. ''అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్‌శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాట్లాడ సాగిరి.'' అపో.కా 2:4. ఆ మాట్లాడినవారు గలలీయులు అయినప్పటికి యెరూషలేం నందున్న వేర్వేరు జాతుల ప్రజలు ఆ సమయందు వారి వారి స్వభాషలో దేవుని ఆశ్చర్యకార్యములను వివరించుట వినియున్నారు. భాషల యొక్క ముఖ్యలక్షణమేమిటంటే అది ఒక తెలియని భాష మరో ముఖ్యమైన లక్షణమేమిటంటే మాట్లాడు వ్యక్తికి ఆ భాష తెలియదు.

పెంతుకొస్తు దినమునుండే భాషలు తెలియబడినవి. కొర్నేలీ గృహములో బాప్తీస్మమిచ్చు యోహాను యొక్క మొదటి శిష్యులను గూర్చిన సంఘటనను మనం చూసినట్లయితే, భాషలను గూర్చిన సమస్యతో నన్ను కొరింధు లోని వారందరు పెంతెకొస్తు వెలుగులో ఉన్నారు. దీనిని వివరించుటకు ఇది యొక్క సాధారణ విధానము. కనుక ఇప్పుడు కూడా పెంతెకొస్తును బట్టి తీర్పు తీర్చుకుందుము. ఇప్పుడు మాట్లాడు అన్యభాషల ఉదాహరణలన్నియు కేవలం వేగంగా, అర్ధరహితంగా మాట్లాడుటయే. యదార్ధముగా చూస్తే అన్యభాషలు అనునది ఒక తెలిసిన భాషయే.

కొరింధులో అనేకమైన తప్పుడు భాషల వలన కలిగిన సమస్యతో కల్గిన అయోమయమును తొలగించుటకు పౌలు భాషలకు అర్ధము చెప్పువాడు ఉండవలెనని చెప్పెను. ''భాషతో ఎవడైనను మాటలాడితే, ఇద్దరు అవసరమైన యెడల ముగ్గురికి మించకుండ, వంతుల చొప్పున మాటలాడవలెను, ఒకడు అర్ధము చెప్పవలెను. అర్ధము చెప్పువాడు లేని యెడల అతడు సంఘములో మౌనముగా ఉండవలెను గాని, తనతోను దేవుని తోను మాటలాడు కొనవచ్చును. '' I కొరింథి14:28,28. ఇప్పుడు కొందరు భాషల వరము మాత్రమే కాక భాషల కర్ధము చెప్పు శక్తియు ఉన్నదని చెప్పుదురు. భాషల కర్ధము చెప్పువారు వేరొకరై ఉండుట మరీ మంచిది.

అపొస్తలుల కాలంలో ఆరాధన క్రమం నుండి భాషలను వేరు చేయలేదు. ఇప్పుడు అన్యభాషలను వాటిని అభ్యాసం చేయువారు మానసిక అభివృద్ధి కన్న పరిశుద్ధాత్మ శక్తిని ప్రదర్శించుచున్నట్లుగా చేయుచున్నారు. I కొరిథీ14:26,33 లలో పౌలు ''

సహోదరులారా ! యిప్పుడు మీలో ఏమి జరుగుచున్నవి? మీరు కూడా వచ్చునప్పుడు ఒకడు ఒక కీర్తన పాడవలెనని యున్నాడు; మరియొకడు బోధింపవలెనని యున్నాడు; మరియొకడు తనకు బయలు పరచబడినది ప్రకటన చేయవలెనని యున్నాడు. మరియొకడు అర్థము చెప్పవలెనని యున్నాడు. సరే; సమస్తమును క్షేమాభివృద్ధి కలుగుటకై జరుగనియ్యుడి.......... అట్లాగే పరిశుద్ధుల సంఘము లన్నిటిలో దేవుడు సమాధానమునకే కర్తగాని అల్లరికి కర్తకాడు."

ఈ వరుస క్రమములో అద్భుతములుగా చెప్పబడుచున్న రెండవ విషయము స్వస్థతలు. ఇప్పటికే మనం "సైకోమాటిక్" అను రుగ్మతను గూర్చి చూశాం. డాక్టర్లు 'ఏంచేయలేం' అని ఎప్పుడు అంటారో, అప్పుడు దేవుడు మాత్రమే స్వస్థపరచగలడని మనమందరం అంగీకరిస్తాం. స్వస్థత కొరకు మనం ఒకరి కొరకు ఒకరం ప్రార్థించాలని నమ్ముతాం. ఇది సంపూర్ణ క్రైస్తవ్యం, ఒక వ్యక్తి మరోవ్యక్తి గూర్చి ప్రార్థించి "స్వస్థపడు" అని చెప్పుఒక విషయము. తమనీడ పడుట వలన ఒక వ్యాధి గ్రస్తుడు స్వస్థపడునని చెప్పగల ధైర్యం ఎవరికుందిప్పుడు? తమ చేతి రుమాలు తాకుట వలన స్వస్థపరచగలనని ఎవరు చెప్పగలరు?

ఈ వరుస క్రమంలో మూడవది దర్శనములు. Agabus ఎవరైనా వచ్చి దేవుని యొద్దనుండి కలగాని, దర్శనము గాని వచ్చినది వివరించగలడా? పరిశుద్ధ గ్రంథము సంపూర్ణమైనది. దేవుని ప్రకటన ఏదియు కలపకూడదను హెచ్చరికతో ముగిసింది. పాత నిబంధనలోని ద్వితీ కాండము 13వ అధ్యా.లో తప్పుడు కలలు కనువారితో ఏ విధంగా ఉండాలో వ్రాయబడినది చూడండి.

ఈ దినములో కొంతమంది ప్రార్థనచేసి ఇతరులలోని దయ్యములను వెళ్ళగొట్టుదుమని చెప్పుకొనువారు ఉన్నారు. స్వస్థతలను గురించి మేం చెప్పిన విషయాలే ఇక్కడ కూడ అన్వయించుకోవచ్చు. ప్రభువైన ఏసు దినం వరకు సాతాను అధికారం అనునది గుర్తించదగిన సంఘటనగా ఉంది అని చెప్పవచ్చు. మనం నేర్చుకునేందుకు అది చరిత్రలో ఒక పాఠం. దేవుని కుమారుడు ఈ భూమి మీదకు వచ్చినప్పుడు ఆయన పాత శత్రువు ఆయనకు వ్యతిరేకంగా చేయగల్గిదంతా చేశాడు. కనుక సాతాను అధికారంను గూర్చి కొత్త నిబంధనలో వ్రాయబడి ఉంది. కాని దేవుని శక్తి సాతాను శక్తి కన్న గొప్పది కనుక అందువలన క్రీస్తు ఆయన అపోస్థలులు ప్రజల శరీరములను బాధించుచున్న దురాత్మలను లేక పడిపోయిన దేవదూతలను వెళ్ళగొట్టినారు. ప్రశ్నార్థకమైన సాతను అధికారం ఈనాటికీ ఉన్నట్లయితే మనకు ప్రార్థనా శక్తి ఉంది. నీతిమంతుని ప్రార్థనలో ప్రభావవంతమైన గొప్పశక్తి ఉంది.

**ప్రశ్నలు:**

ఇదే నిజమైతే, అద్భుతములు చేయు అల్పమైన వరము సంఘములో ఈ నాటికీ ఉన్నాయి అని చెప్పవారు కొన్ని అసాధ్యమైన ప్రశ్నలకు సమాధానము లివ్వవలసి ఉంది.

అద్భుతములు చేయగల వరములు కొన్ని మాత్రమే ఎందుకున్నాయి? మరణకరమైన సర్పమును ఎత్తుటకు ఎవరు ధైర్యం చేయ గలరు? మార్కు 16:18. మాల్టా దీవియందు పౌలును విషసర్పము కరచినను అతనికి ఏ హాని కలుగలేదు. అపో. కా 28:3-6 మనకైతే అది హాస్పిటల్ కెళ్ళడం, లేక మందులు వాడడం లేక మరణించడమో అవుతుంది. మనం ఉద్దేశ్యపూర్వకంగా విషసర్పమును కరయునట్లు ఎత్తిపట్టుకుంటే, అది దేవుని శోధించుటకు మాత్రమే అవుతుంది. ఏ హాని కలుగదన్నట్లు ఎవరైనా మరణకరమైన దేదైనా ఉద్దేశ్యపూర్వకంగా త్రాగగలరా? మార్కు 16:18.

అద్భుతములు చేయువరములు కొన్ని సంఘములలో మాత్రమే ఎందుకున్నాయి? ఇతర సంఘములలో ఎందుకు లేవు? లూకా 10:17 లో 70 మంది "ప్రభువా! నీ నామున దెయ్యములు మాకు లోబడుచున్నవి." అని సంతోషంతో తిరిగి వచ్చి చెప్పున్నారు. ఈ వాక్యభాగములు అపోస్థలుల కాలంలో వరములు విస్తారంగా ఉన్నాయని సూచిస్తున్నాయి. అప్పడే ఎందుకున్నాయి? ఇప్పుడు ఎందుకులేవు?

ఎందుకంటే అంత్యక్రీస్తు సంఘమైన రోమన్ పోప్ అధికారం ఈ ఆధునిక అద్భుతముల పద్ధతిని బలపర్చుచున్నది. సంవత్సరముల పాటు వారు దర్శనములను, ఇప్పుడు భాషలను సమర్థించుకొనుచున్నారు. రోమన్ పోప్ అధికారంలోనున్న సంఘము ఇప్పటికీ మేము విశ్వాసము ద్వారానే లేక విశ్వాస క్రియల ద్వారానే రక్షించబడినాము అని చెప్పుకుంటారు. మరియు క్రీస్తునందు విశ్వాసము వలన మాత్రమే రక్షించబడినాము అని చెప్పువారిని ఖండిస్తారు. నిజముగా దేవునికి చెందినవా, కావా అని ఆత్మలను పరీక్షించుడి.

**<u>వాక్యములోనున్న నిజమైన శక్తి:</u>**

అద్భుతములు అనబడు వాటియొక్క ఆధారము ప్రభువునందున్న మనవిశ్వాసమునకు అవసరము లేదు. మనలను ప్రజలు వెంబడించునట్లు అద్భుత సంఘటనలను సృష్టించనవసరం లేదు. ఈ అంత్యదినములలో మోసపరచు సాతాను శక్తిని మనమెరిగియున్నాము. మనకు తెల్సినది, మనకవసరమైనది బైబిల్. మా లూథరన్‌లు బైబిలు నందు ఒక పేపరు పోప్‌ను కల్గియున్నారను ఆరోపణ కలదు. మేము బైబిల్‌ను ఆరాధించము కాని లేఖనముల నిచ్చిన ప్రభువును మేము ఆరాధిస్తాము. పౌలు చెప్పిన విధముగా ఆయన వాక్యము దేవుని శ్వాస, పేతురు చెప్పిన విధముగా ఆయన వాక్యము ఏవ్యక్తి యొక్క స్వంత వివరణకాదు. మేం దానిని

చదువుతాం. మరియు పరిశుద్ధాత్మ మనలను సర్వసత్య లోనికి నడిపించును మరియు అబద్ధ ఆత్మలను మేం తిరస్కరిస్తాం. దేవుని వాక్యము సజీవమైనది, శక్తివంతమైనది, మన జీవితములకు అది నిజమైన శక్తియై ఉన్నది. వాక్యముతో మన వియోచన కొరకు శరీరమును ధరించి, మన మధ్య నివశించిన పరలోక వాక్కు ఉన్నది.

పరశుద్ధాత్మ వాక్యము ద్వారా మీలో
పనిచేయును గాకని ఏసు వాగ్దానమిచ్చిన రీతిగా
ఆయన మీకు జ్ఞాపము లోనికి తెచ్చునుగాకని
ఏసు చెప్పిన విధముగా,
అన్ని విషయములు ఆయన బోధించును గాక!
సర్వసత్యములోనికి ఆయన మిమ్మును
నడిపంచును గాక !

మహిమ దేవునికి మాత్రమే!